# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

సోమవారం 6, అక్టోబర్ 2025




## నీళ్ల కోసం రోడ్డెక్కిన మహిళలు

**చింతలమానెపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని డబ్బా గ్రామ ఎక్స్ రోడ్ వద్ద రహదారిపై డబ్బా, ధరంపల్లి గ్రామ మహిళలు ఖాళీ బిందెలతో ధర్నా చేపట్టారు.గత పది రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ఖాళీ బిందెలతో డబ్బా ధరంపల్లి మహిళలు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు.నీటి సమస్యను పరిష్కరించే వరకు ధర్నా విరమించేది లేదని తమకు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులు, మిగతా 2లో..

## శ్రామిక మహిళల శ్రమదోపిడికి

# వ్యతిరేకంగా పోరాడుదాం







*** ఎర్రజెండా మయమైన కాగజ్‌నగర్ పట్టణం * బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడదాం**

*** సిఐటియు అచల భారత కోశాధికారి ఎం. సాయిబాబు**

*** కాగజ్‌నగర్‌లో తెలంగాణ రాష్ట్ర శ్రామిక మహిళా రాష్ట్ర ఐదవ సదస్సు**

**కాగజ్‌నగర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

ఈరోజు తెలంగాణ రాష్ట్ర శ్రామిక మహిళ రాష్ట్ర ఐదవ సదస్సులు ప్రారంభం సందర్భంగా బాల భారతి స్కూల్ నుండి వినయ్ గార్డెన్ వరకు గుస్సాడి, ఒగ్గుడోలు, డోలు, ఆదివాసి, ఇతర కళారూపాలతో మార్కెట్ వీధులలో అంబేద్కర్ చౌరస్తా, రాజీవ్ చౌరస్తా, లారీ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా భారీ ర్యాలీ వినయ్ గార్డెన్ వరకు నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు సిఐటియు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఆర్ త్రివేణి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిఐటియు జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్నటువంటి మహిళలు నేటి పాలకుల విధానాల ఫలితంగా ఆర్థిక రాజకీయ అన్ని రంగాలలో వివక్షతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న ఆశ,అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఐకెపి, మెడికల్ అండ్ హెల్త్ అలాగే అసంఘటితరంగా కార్మికులుగా ఉన్న బీడీ, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ ,షాపింగ్ మాల్స్ తదితర రంగాలలో పనిచేస్తున్న మహిళలకు కనీస వేతనాలు ఇవ్వకుండా శ్రమదోపిడి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి మిగతా 2లో..

## మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు

**✦ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాలనే దిశగా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదివారం తెలిపారు. గంజాయి పండించినా, అమ్మినా, రవాణా చేసినా, సేవించినా అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు జిల్లాలో 51 కేసులు నమోదు చేసి 95 మందిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు పేర్కొన్నారు. వీటి మొత్తం విలువ దాదాపు 50 లక్షల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. గంజాయి పండించే వ్యక్తులపై ప్రభుత్వం అందించే రైతు భరోసా పథకం నిలిపివేయాలని సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం తెలిసిన వారు 8712670551, డయాల్ 100 నంబర్‌కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారికి తగిన పారితోషకం అందించడంతో పాటు వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.



## ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం

# వెంటనే పరిష్కరించాలి

**✪ పీఆర్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్**

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పీఆర్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని పటేల్ గార్డెన్స్‌లో జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఆర్థిక,ఆర్థికేతర సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర శాఖ పనిచేస్తుందని, త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర శాఖ పనిచేస్తుందని అన్నారు. 317 బి.వీ. సమస్య కోసం తీవ్రంగా కృషి చేస్తున్నాను అదేవిధంగా తప్పకుండా రాబోయే రోజుల్లో సిపిఎస్ అంతమయ్యే వరకు కృషి చేస్తామన్నారు. నెలకు కనీసం 700 కోట్ల రూపాయలని విడుదల చేయాలని తద్వారా బకాయిలను చెల్లించేందుకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. 317 సమస్య కోసం తీవ్రంగా కృషి చేస్తున్నాను అదేవిధంగా తప్పకుండా రాబోయే రోజుల్లో సిపిఎస్ అంతమయ్యే వరకు పీఆర్‌టియూ పోరాటం ఆగబోదని తెలిపారు అంతకు ముందు మిగతా 2లో..



# శ్రామిక మహిళల శ్రమదోపిడికి వ్యతిరేకంగా పోరాడుదాం

**(మొదటిపేజీ తరువాయి)**

ఎనిమిది గంటల పనిని 12 గంటలకు ఉన్నటువంటి కొన్ని చట్టాలను కూడా కాలరాస్తూ మరింత బానిసత్వంలోకి మహిళల ను నెట్టే ప్రయత్నం చేస్తుందని ఆయన మండిపడ్డారు. అందుకోసం లేబర్ కోడ్ ల రద్దు కోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో ప్రజల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు బాగా పెరిగిపోతున్నాయని ఒక శాతం ఉన్న సంపన్నుల దగ్గర 45 పోగుబడిందని కోట్లాదిమందికి కనీసం తిండి గాని బట్ట గాని గృహం గాని లేకుండా మగ్గుతున్నారని ఆయన తెలిపారు. ఈ పెట్టుబడుదారి వ్యవస్థలో ఉత్పత్తి అయిన సరుకులు అమ్ముడు పోక సరుకులు అనేక ఆఫర్లు ఇస్తున్నారని అయినా అమ్ముడుపోవడం లేదని దీనికి కారణం ప్రజల వద్ద కొనుగోలు శక్తి లేకపోవడమే కారణమని ప్రజలకు కొనుగోలు శక్తి పెరగాలంటే కనీస వేతనం 26,000 ఉంటే ఉత్పత్తి అయిన ప్రతి సరుకుఅమ్ముడుపోతుందని ఆయన తెలిపారు. కానీ ఈ పనిని నేటి పాలకులు చేయడం లేదని పెట్టుబడుదారుల సేవలోనే మునిగి తేలుతున్నారని ఆయన విమర్శించారు. మహిళలకు చట్టబద్ధమైన ప్రసూతి సెలవులు ఈ ఎస్ ఐ, పి ఎఫ్ పని ప్రదేశాలలో కానీ సౌకర్యాలు లేకుండా పోతుందని దీని ద్వారా అనేకమంది మహిళల పైన హత్యలు, అత్యాచారాలు రోజురోజుకి పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వీటిని అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. దీని నుండి బయటపడడం కోసం మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ధ్వంసం



చేసి అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కాల రాస్తున్నారని ఆయన అన్నారు ప్రజల మధ్య మత వైశమ్యాలు సృష్టించి విభజన రాజకీయాలు చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. భారతదేశ స్వతంత్రంలో ఇసమంతా పాత్రలేని ఆర్ఎస్ఎస్ ఈరోజు దేశభక్తిని వల్లబోస్తుందని ఆయన విమర్శించారు. భారత స్వతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన గాంధీని ఆర్ఎస్ఎస్ నాయకుడు నాథూరామ్ గాడ్సే స్వతంత్రం వచ్చిన సంవత్స రంలోనే గాంధీని హత్య చేశారని ఆయనే నిజమైన దేశభక్తుడని ఈరోజు బిజెపి ఆర్ఎస్ఎస్ భజనచేస్తుందని అన్నారు. స్వతంత్ర పోరాటంలో గాంధీ అల్లూరి, కుమురం భీం,భగత్ సింగ్ లాంటి వారు అనేకమంది విరోచితంగా పోరాటం చేస్తే వచ్చినటువంటి స్వాతంత్ర చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అందుకే శ్రమదోపిడి పోవాలన్న, రాజ్యాంగం రక్షించాలన్న కార్మిక హక్కులు కాపాడాలన్న సమాజంలో సగ భాగంగా ఉన్నటువంటి మహిళలు ఈ వాస్తవాలను అర్థం చేసుకొని బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సాయిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఓ.జు. రమ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, జె వెంకటేష్, పి జయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జే.రాజేందర్, ముంజం శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు కూశన రాజన్న, దుర్గం దినకర్ , కోట శ్రీనివాస్, ముర్నజ ఆనంద్ కుమార్, గోడిసెల కార్తీక్, గేడం టికానంద్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు వి.ఆనంద్, జిల్లా కార్యదర్శి ఆర్ మహేష్ , తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నేర్పల్లి అశోక్, దిగడ బక్కన్న, వివిధ జిల్లాల నాయకులు, శ్రామిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు - బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు**

**రెబ్బెన, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

మండలం నుంచి బిఆర్ఎస్ నాయకులు బిజెపిలో ఆదివారం రోజున సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం ఆధ్వర్యంలో బిజెపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ప్రతి వార్డు నుండి మండల జడ్పిటిసి వరకు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ఆధ్వర్యంలో బొడ్డు మోనికతో పాటు 30 మంది పార్టీలో చేరడం జరిగింది. మండలంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నపూర్ణ సుదర్శన్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, సునీల్ చౌదరి, కుందారపు బాలకృష్ణ, మండల అధ్యక్షులు మల్రాజు రాంబాబు, ఇగురపు సంజీవ్, సునార్కర్ తిరుపతి, రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి మల్లేష్, కనకయ్య, నానవేణి మల్లేష్ బొడ్డు రాజు నిచల్ దుర్గం విష్ణు, నాయిని గణేష్ శంకర్, అరుణ, మల్లేష్, బొడ్డు గోపాల్, రాజేష్, మల్లేష్, విమల, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలు పండిస్తున్న వారిపై కేసు నమోదు

**- జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 05, ప్రభాతవార్త**



వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలు పండిస్తున్న ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఆదివారం జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు సిర్పూర్ (యు) మండలం కోహినూర్ (కె) గ్రామంలో గంజాయి మొక్కలు పండిస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో దాడి నిర్వహించి తనిఖీ చేపట్టగా, వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్న జూగాదిరావు, గంగారాంలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఇద్దరు తమ వ్యవసాయ భూముల్లో అక్రమంగా మొత్తం 10 గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని నిందితులను సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్‌కు అప్పగించిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గంజాయి వంటి మాదకద్రవ్యాలకు సంబంధించిన అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని, ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వ్యక్తులపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, సిబ్బంది దేవేందర్, సంజీవ్‌లు పాల్గొన్నారు.

## గాజుల పండుగ జరుపుకున్న స్నేహితులు



**లక్ష్మణచందా, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

లక్ష్మణచందా మండలంలోని పీచర గ్రామంలోని ఎఫ్.జెడ్ ఫామ్ హౌజ్‌లో జిల్లా పరిషత్ హై స్కూల్ వడ్యాల్ 1995-96 బ్యాచ్ వారందరూ కుటుంబ సమేతంగా ఆదివారం గాజుల పండుగ జరుపుకున్నారు. స్నేహితులందరూ ఒకరికొకరు గాజులు వేసుకున్నారు. గోరింటాకు పెట్టుకుంటూ ఒకరికి ఒక్కర కష్టసుఖాల్లో అండగా ఉండాలని అందరూ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో సంతోషంగా జీవితాన్ని గడపాలని అక్కడే వంటలు చేసుకుని భోజనాలు చేసి రోజంతా ఆనందంగా గడిపారు.

## నీళ్ల కోసం రోడ్డెక్కిన మహిళలు

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రజా ప్రతినిధులు, అధికారులు తమను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు నీటి సమస్యను పరిష్కారం చేయకుంటే పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. డబ్బా ఎక్స్ రోడ్ వద్ద ప్రధాన రహదారిపై ఇరువైపులా భారీగా వాహనాలకు అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనాలు నిలిచిపోయాయి.

## ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**(మొదటిపేజీ తరువాయి)**

సభాధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాసరావు జిల్లాలోని పలు సమస్యలను రాష్ట్ర శాఖకి నివేదించారు. 317 సమస్య పరిష్కారంతో పాటుగా సిపిఎస్ రద్దు ,ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారిన ఎఫ్ఆర్ఎస్ సమస్య పట్ల వెంటనే చర్యలు తీసుకోవాలని ,ఆర్థిక పరమైన సమస్యలు వెంటాడుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులకు హక్కుగా రావలసిన జిపిఎఫ్ బకాయిలు దానితో పాటుగా బాకీ పడిన డి.ఎ.లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావలసిందిగా కోరారు. పిఆర్సి నివేదికను తొందరగా తెప్పించుకోని వెంటనే అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది. కేజీబీవీ, గురుకులాల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి నివేదికను సమర్పించి దానిపైన చర్చ చేసి ఆమోదాన్ని తెలిపే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అనేక మండల, రాష్ట్ర, జిల్లా బాధ్యులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా రాష్ట్ర శాఖకి తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకి అదే విధంగా పదవి విరమణ పొందిన,పొందబోతున్న ఉపాధ్యాయులకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సునార్కర్ అనిల్ కుమార్,జిల్లా గౌరవ అధ్యక్షులు ఉప్పుల నరసింహ చారి, జిల్లా సహాధ్యక్షులు టి రాకేష్ కుమార్, శ్రావణ్, గంగాభవాని, రాష్ట్ర సహధ్యక్షులు ఆడే ప్రకాష్,హనుమంతు, ఉదయ్ బాబు, డి. వేణు గోపాల్ రావు, ఇందారపు ప్రకాష్ ముంజంపల్లి రమేష్, అనురాధ భాయి, వరలక్ష్మి ్మ శ్రీలత, సమతలతో పాటుగా మండల అధ్యక్ష కార్యదర్శులు ఎనగంటి బిక్షపతి, దేవాజీ మరియు అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులతో పాటుగా రాష్ట్ర జిల్లా ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఆసిఫాబాద్ పట్టణ బంద్‌కు పిలుపు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

ఆసిఫాబాద్ పట్టణ బంద్‌కు హిందూ ఉత్స వ కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పిలుపునిచ్చారు. గణేష్, దేవీ నవరాత్రుల్లో భాగంగా హిందువులపై పోలీసులు అక్రమ కేసులు విధించిన నేపథ్యంలో నిరసనగా బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక సాయిబాబా ఆలయం వద్ద ఏర్పాటు చేసే కార్యక్రమంలో హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## గులాబీ గూటికి 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కెరమెరి, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

మండలంలోని పరంధోలి, ముకదాంగూడ, మహారాజ్ గూడా గ్రామల కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ గూటికి ఆదివారం చేరారు. మాజీ వైస్ ఎంపిపి అబ్దుల్ కలాం, కేరమేరి మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాథోడ్ అంబదాస్ మండల నాయకులు రూపులాల్ నాయక్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరారు. స్థానిక ఎన్నికలు తరుముకొస్తున్న వేళ గులాబీ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతున్నది. పట్టణం నుంచి పల్లె దాకా రాష్ట్రవ్యాప్తంగా చేరికల పర్వం ఊపందుకున్నది. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి ప్రతిపక్షంలో ఉన్న కారు పార్టీలో చేరుతుండటం చర్చనీయాంశమైంది. పెద్దసంఖ్యలో పార్టీలో చేరికలతో గులాబీ శ్రేణుల్లో గుబులు నెలకొన్నది. రానున్న పంచాయతీ, పరిషత్ ఎన్నికల్లో విజయబావుటా ఎగురవేస్తామనే ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతున్నది. ఈ కార్యక్రమంలో పవర్ వామన్, తోర్ ఉత్తమ్, మోహన్, పరమడోలి మాజీ సర్పంచ్, పరమేశ్వర, గ్రామ నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## హిందూ భక్తుల మనోభావాలను గౌరవించాలి

### - ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

హిందూ భక్తుల మనోభావాలను గౌరవించాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మీ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక బ్రాహ్మణవాడ కమిటీ హాల్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో శారదా, దుర్గ దేవి నిమజ్జనం రోజున జరిగిన దురదృష్టకర సంఘటనల గురించి హిందూ సంఘాల భక్తులు, కమిటీ సభ్యులు, రాజకీయ నేతలతో కలిసి ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగ ఉత్సాహంలో జరిగిన సంఘటనలపై భక్తులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని, నిమజ్జనం రోజున తీసుకెళ్లిన డీజేలను తక్షణమే ఆయా యజమానులకు తిరిగి అప్పగించాలని స్పష్టం చేశారు. పండుగలంటే సంతోషం, దానిని ఇలాంటి చర్యలతో బాధ పెట్టకూడదన్నారు. హిందూ ధర్మం, పండుగల సంప్రదాయాలకు తాము పూర్తిగా అండగా ఉంటామని, ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ మల్లికార్జున్, డిసిసి అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్, వివిధ పార్టీల నాయకులు, వివిధ హిందూ సంఘాల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జై భీమ్ యూత్ కమిటీ సభ్యులను సన్మానించిన ఎస్ఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్

**చింతలమానేపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

మండలంలోని డబ్బా గ్రామంలో నూతనంగా ఎన్నికైన జై భీమ్ యూత్ కమిటీ సభ్యులను ఎస్.ఆర్.ఎస్ యూత్ అధ్యక్షుడు సామాజిక కార్యకర్త గుర్లె శ్రీనివాస్ గ్రామ యువకుడు గంట అంజయ్య ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. అనంతరం యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అన్ని విధాలుగా తన వంతు సహాయ సహకారాలు, సలహాలు అందించి ఎల్లవేళలా అండగా ఉంటాననీ తెలిపారు. యువత సేవ మార్గంలో ముందుకు సాగాలని మారుమూల ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు సేవ చేసేందుకు ముందుండాలని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎస్ఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా జై బీమ్ యూత్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సంతోష్ డోంగ్రె, బిఆర్ఎస్ నాయకుడు మున్నాభాయ్, గుర్లె అశోక్, జైభీమ్ యూత్ ప్రత్యేక శాశ్వత సలహాదారులు రాంటెంకి, ఆనంద్ రావ్, తాళ్ళపెల్లి పెంటయ్య, ఎద్దు ప్రకాశ్, జై భీమ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

**వేమనపల్లి, అక్టోబరు 5, ప్రభాతవార్త**



మండలంలోని రాజారం గ్రామంలో శనివారం రాత్రి దైవాల బిరేష్ (22) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై కోటేశ్వర్ తెలిపిన వివరాలు ప్రకారం రాజారం గ్రామానికి చెందిన దైవాల బిరేష్ ఇంట్లో జరిగిన గొడవల కారణంగా మనస్థాపానికి గురై శనివారం సాయంత్రం ఇంట్లో నుండి వెళ్లిపోగా కుటుంబ సభ్యులు రాత్రి సమయంలో ఎంత వెతికినా దొరకలేదు. ఉదయం గ్రామ సమీపంలో ఉన్న అడవిలో చెట్టుకు ఉరేసుకొని ఉండడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకున్నారు. అందరితో కలిసి మెలిసి ఉండే బిరేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అములుకున్నాయి. తండ్రి దైవాల మొండి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# బలహీనవర్గాల ఆశాజ్యోతి కాకా..



## ఘనంగా గడ్డం వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు





**వేమనపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మాజీ మంత్రి కాకా వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు నీల్వాయి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ జెడ్పిటిసి ఆర్.సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాకా వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతి కాకా వెంకటస్వామి అని వారు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కుర్ర వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీలు ఒడిల రాజన్న, ఆత్రం గణపతి, మాజీ ఎంపిటిసి అదే శంకర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జాహిద్ అలీ, మాజీ సర్పంచులు గాలి మధు, తోకల రామచందర్, కిష్టయ్య, మోర్ల రమేష్, నికాడి భగవంతు, గంధ్ర పురుషోత్తం, కొమరం రమేష్,ఆవులమరి పున్నం, బొద్దున శంకర్ నాయకులు మధుసూదన్, చెన్నూరు పురుషోత్తం, తిరుపతిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కామేర గణేష్, ఉప్పలపు సాయి కృష్ణ, దందేర మహేష్ పాల్గొన్నారు.

**బెల్లంపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి (కాకా) విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ వీరుడు, బహుజన ఆత్మగౌరవ ప్రతీక, సింగరేణి బాంధవుడు, పేదలు, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామియే అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కుంభాల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం గోపాల్, కామెర దుర్గయ్య, సుంకిత సమ్మయ్య, కార్యదర్శులు కుమార్, శేఖర్, జమ్మికుంట విజయ్, పాముల రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

**జైపూర్, అక్టోబర్05, ప్రభాతవార్త**

మండలం కేంద్రం, టేకుమట్లలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో దివంగతనేత, పేదల పెన్నిధి బడుగు బలహీనవర్గాల ఆశజ్యోతి స్వర్గీయ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాక చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కటింగ్



చేసి, గ్రామంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల మాజీ వైస్ ఎంపిపి నడిపెల్లి సత్య నారాయణ రావ్, జైపూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాత ప్రశాంత్, మాజీ సింగల్ విండో డైరెక్టర్, భాస్కర్ల రాజన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్ల వెంకటేష్, గుండు రాజన్న, డీసీఎంఎస్ ఇన్చార్జి నామని నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు గోదరి శ్రీనివాస్, గోదారి లింగస్వామి, చిప్పకుర్తి రామచందర్, సంభోదు మధుకర్, కొండ సరేష్, జాగటి గట్టయ్య, సంతోష్, ఎండి సమోదు, మిషన్ వెంకన్న, పెంద్యాల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

దివంత మాజీ కేంద్ర మంత్రి (కాకా) గడ్డం వెంకట స్వామి 96 వ జయంతి వేడుకలు మాజీ మున్సిపల్ ఛైర్మెన్‌లు మత్తమారి సూరి బాబు, మునిమాంద స్వరూప రమేష్‌ల ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ చౌరస్తాలో గల కాక వెంకట స్వామి విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కొరకు, దళితుల అభ్యున్నతికి కేంద్ర మంత్రిగా దివంగత వెంకటస్వామి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన ఆశల సాధనకు కార్యకర్తలు, నాయకులు అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి డికొండ శారద, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుముల శంకర్, మళ్ళారపు చిన రాజం, కంకటి శ్రీనివాస్, ఢీకొండ రాజలింగు, బండి ప్రభాకర్ యాదవ్, మత్త మారి శ్రీనివాస్, దాముఖ వెంకటస్వామీ, జక్కుల శ్రీధర్, గంధం రమేష్, పెద్దసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**నస్పూర్, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

నస్పూర్ పట్టణంలో కాకా వెంకట స్వామి 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాకా అభిమాని, వివేక్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా సెక్రటరీ బరపటి మారుతి ఆధ్వర్యంలో కాకా జయంతి వేడుకలు నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా ఓసీపీ ప్రాంగణంలో వివిధ యూనియన్ నాయకులు, కార్మికులు కాకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీరాంపూర్ లోని సాయి అందుల పాఠశాలలో కేక్ కట్ చేసి వృద్ధులు, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సీసీసీ కార్నర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి నవ్యక్తి కాకా వెంకట స్వామి అని, కార్మికవర్గానికి కాకా అనిందించిన సేవలను కొనియాడారు. మూడు సార్లు కేంద్ర మంత్రిగా పని చేసి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో కీలకంగా వ్యవహరించి పేదల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ తోకల సురేష్ యాదవ్, ఇండ్ల కిరణ్, కుక్క తిరుపతి, లక్ష్మణ్, ప్రవీణ్, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.






# గంగమ్మ ఒడికి దుర్గమ్మ

## - భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జనం - నృత్యాలతో అలరించిన యువత





**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

నవరాత్రుల్లో భాగంగా పూజలందుకున్న దుర్గామాత శనివారం రాత్రి గంగమ్మ ఒడికి చేరింది. దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు ముగియడంతో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ, కోయవాగుతో పాటు ఆయా గ్రామాల్లోని దుర్గామాత విగ్రహాల నిమజ్జనం చేపట్టారు. వాహాలను ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారిని డీజే చప్పుళ్ల, బ్యాండు మేళాలతో శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో మహిళలు, యువతులు, చిన్నారులు ఆడిన దాండియా ఆటలు, కోలాట నృత్యాలు ఎంతగానో ఆకట్టుఉకున్నాయి. కాగజ్‌నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామంలో శ్రీరామ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో వివిధ రకాల వేశాధరణలో యువకులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం దుర్గామాత విగ్రహాలను పెద్ద వాగులో నిమజ్జనం చేశారు.

## మానవత్వం చాటుకున్న యువకులు

**సారంగాపూర్, అక్టోబర్ 05, ప్రభాతవార్త**



మండలంలోని ఆలూరు గ్రామంలో నిర్వహించిన ఏపీఎల్ (సెకండ్ సీజన్ క్రికెట్ టోర్నమెంట్) ఓ ప్రత్యేక ఉదాహరణగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో విజయం సాధించిన ఆలూరు బ్లాస్టర్స్ టీం, దసరా సెలవులలోఆనందంగా గడపడానికి వచ్చిన యువకులు స్థానికంగా నిర్వహించిన పోటీలో గెలిచినారు. సాధారణంగా వచ్చిన డబ్బు ఖర్చు చేసి ఆనందించకుండా, తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ యువకులు టోర్నమెంట్‌లో గెలిచిన రివార్డ్‌ను ఒక మంచి పనికి వినియోగించారు. తమ గ్రామానికి చెందిన రెంజెర్ల చిన్న అమ్మాయి కుటుంబానికి 6000 రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులు అందజేశారు. ఆ కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలిచిన ఈ యువకులు, తమ సేవా దృక్పథంగా మలచుకున్నారు.ఈ మంచి కార్యక్రమాన్ని గ్రామస్తులు హృదయపూర్వకంగా అభినందించారు. మాఊరు బ్లాస్టర్స్ టీం చేసిన ఈ సేవా కార్యక్రమం ఇతరులకు స్ఫూర్తిగా నిలవలని, భవిష్యత్తులో కూడా యువత మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

## బిజెపి నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జామ్ నివాసి

**సారంగాపూర్, అక్టోబర్ 05, ప్రభాతవార్త**



మండలంలోని జాం గ్రామ నివాసి కరిపే విలాస్‌ను నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఇతని జిల్లా స్థాయిలో ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు గ్రామంలోని యువకులు, గ్రామ ప్రజలు అతనికి అభినందనలు తెలిపినారు. అతను మాట్లాడుతూ తన గ్రామానికి ఇంత కు ముందు ఇన్చార్జ్ సర్పంచ్ గా విశేషంగా కృషి చేసినాను, మండల స్థాయిలో బిజెపి పార్టీని విస్తృతంగా వ్యాప్తి చేసినందుకు తన కృషిని గ్రహించిన నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తనకు జిల్లాస్థాయిలో పదవి ఇచ్చినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. వారు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకొంటూ, తనకు ఇచ్చిన పదవిలో మరింత కష్టపడి జిల్లాస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృత పరిచి పార్టీకి, మహేశ్వర్ రెడ్డికి పేరు తీసుకువస్తాను అని తెలిపినాడు. ఈ పదవి రావడానికి నాతో పాటు కష్టపడిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదములు అని తెలిపినాడు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

**వేమనపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త**



స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీకి వలసలు కొనసాగుతున్నాయి. ఆదివారం ముల్కలపేట గ్రామపంచాయతీ నుంచి పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని మాజీ జెడ్పిటిసి ఆర్.సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు కొండ్ర శ్యాంసుందర్, ఇప్ప ప్రభుదాస్, జిల్లపల్లి ప్రతాప్, గగ్గురి పోషం, పానేం శంకర్ అలాగే వివిధ గ్రామాలకు చెందిన యువకులు చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాలి మధు, మాజీ వైస్ ఎంపీపీ ఒడిల రాజన్న, గండ్ర పురుషోత్తం రావు, కామెర గణేష్, ఎన్నం అరుణ్, ఎన్నం లింగయ్య, గుదేపెల్లి గణపతి పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్**

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



తలాపునే గోదావరి, ప్రాణహితలు ఉన్నా! స్నానానికి పక్కన పెడితే తాగే నీళ్లు లేవు అన్నట్టుగా ఉంది బెల్లంపల్లి పరిస్థితి. కార్మికులతో పనులు చేయించుకొని వారి మీద పెత్తనం చేసి అవుట్సోర్సింగ్ కార్మికులే కదా ఏం చేస్తారు అని ప్రభుత్వం భావించినట్టు ఉంది. కార్మికులు సమ్మె చేస్తే కానీ అర్థం కాదేమో ప్రభుత్వానికి, దాదాపు ఆరు ఏడు నెలలుగా మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో వారు సమ్మె చేస్తుండగా బెల్లంపల్లి నియోజకవర్గంతో పాటు అడా ప్రాజెక్టు నుండి వచ్చేటువంటి నీటిని పూర్తిగా వారు నిలిపివేశారు. మిషన్ భగీరథ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి, వారి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి, వెంటనే వారు విధుల్లోకి హాజరయ్యేలా చర్యలు తీసుకొని నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని కార్మిక సంఘాల జేఏసీ ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నాం అని కార్మిక సంఘాల ఐక్యవేదిక టి. మణిరాం సింగ్ అన్నారు.

## వైభవంగా స్వాత్మ రామాలయ వార్షికోత్సవాలు

**నేడు క్షీరంలో చంద్ర దర్శనం**

**సారంగాపూర్, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని శ్రీ స్వాత్మారామాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. వాకులాభరణం కేశవనాథ్, ఆదినాథ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బత్తీస్గడ్ చల్లా పైన దసరా రోజున జెండానెగరవేసి కీర్తనలను ఆలపించి ఈ ఉత్సవాలను ప్రారంభించారు. దసరా నుండి ఐదు రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో భాగంగా కోజగిరి పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం అర్ధరాత్రి పాలలో చంద్ర దర్శన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అలాగే ఐదు రోజులపాటు మండల కేంద్రంలోని ఆలయంలో భజన కీర్తనలు కొనసాగుతున్నాయి.జిల్లాలో ప్రధాన ఆలయం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ తదితర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. చివరి రోజైన మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

**కాగజ్‌నగర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



దహేగాం మండలంలోని బోర్లగుంట గ్రామ పంచాయతీ లోని నడీమ్ గూడెం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో ఎంపీపీ కంభాగౌని సులోచనసంతోష్ గౌడ్, దుండ్ర శ్రీనివాస్ ,మాజీ ఉప సర్పంచ్ సదువుల సత్యాన్న సమక్షంలో బీజేపీ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కోనేరు కోనప్ప బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచులు, జయేందర్ గారు,పాపన్న గారు,జరుపుల కృష్ణ గారు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

**- సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు**

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పిలుపునిచ్చారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ లెండుగురి రాజారాం, పలువురు బిఆర్ఎస్ నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరారు.వీరికి సిర్పూర్ శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం భాజపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన సిర్పూర్ పేపర్ మిల్ కార్మికులు

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్మికులు ప్రస్తుతం కంపెనీలో జరుగుతున్న అన్యాయాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సిర్పూర్ పేపర్ మిల్లులో యాజమాన్యం కార్మికులకు చేస్తున్న అన్యాయాలను అరికట్టి కార్మికుల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్మికులలో గోగర్ల శ్యామ్ రావు, చంద్రమోహన్ రావు, చిలుముల వెంకటేష్, ప్రభాకర్, అహ్మద్ హుస్సేన్, చక్రవర్తి, కొత్తకొండ రాజేష్, రజక సంఘం నాయకులు రాదండి రాజులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ తెలంగాణ ఉద్యమకారులు గోలెం వెంకటేశం ఇమ్బుల్ హక్ హర్షద్ హుస్సేన్ జిల్లా రాఘవులు, పర్వతి అంజన్న, సద్దాం, మోల్కర్ కళావతి, తాండ్ర వరలక్ష్మి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### రెండు దశాబ్దాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు

**బెల్లంపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోపూర్వ విద్యార్థులు అపూర్వంగా రెండు దశబ్దాల తర్వాత తాము చదువుకున్నచోటే కలుసుకున్నారు. బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాహై స్కూల్‌లో 2004-05లో పదవ తరగతి చదువు కున్న విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అపుర్వాంగా కలుసుకొని పాత జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. 120 మంది విద్యార్థులకు గాను 100 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు ఎర్ర సువర్ణ, అబ్దుల్, లతీఫ్, సరోజ లక్ష్మి, శ్రీనివాస్ గౌడ్, శ్రీలత, కుమార్‌లు మాట్లాడారు. నాటి విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి పలు ఉద్యోగాలలో స్థిర పడటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సారయ్య, వెంకటేష్, కృష్ణ, సుమన, ఆశీస్, కల్పన, సంధ్య, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

